# దాక్షాయణి పెళ్లి

**A**

**అడల్ట్స్ ఓన్లీ కథ!**

ఉదయం 7 గంటలు.

మగపెళ్ళివారి ఇల్లు సందడిగా ఉంది. మర్నాడు తెల్లవారుఝాము న 5 గంటలకు సదాశివం పెద్దకొడుకు అజయ్ పెళ్ళి.

గేటు తీసి లోపలికి వస్తున్న రామశేషు దంపతులను చూసి ఒకింత ఆశ్చర్యపోయాడు సదాశివం.

''రండి బావగారూ! రండమ్మా! అజయ్‌ను కొద్దిసేపట్లో పెళ్ళికొడుకును చేయబోతున్నాం. సరైన టైమ్‌కు వచ్చారు'' ఎదురు వెళ్ళి ఆహ్వానిస్తూ అన్నాడు.

కళావిహీనంగా ఉన్న రామశేషు, జానకి ముఖాలు సదాశివం మాటలకు మరింతగా పాలిపోయాయి. జానకి కళ్ళలో తిరుగుతున్న నీటిని చూసి సదాశివం కంగారుపడ్డాడు.

''ఏమైంది? ఎందుకలా ఉన్నారు?'' ఆదరంగా అడిగాడు.

పెళ్ళికొడుకు తండ్రి అంత అభిమానంగా మాట్లాడడం చూసిన రామశేషుకు కళ్ళనుండి నీళ్ళు ఉబికి వచ్చాయి.

మసకబారిన కళ్ళతో చుట్టూ చూశాడు. చుట్టాలతో ఇల్లంతా కోలాహలంగా ఉంది.

''గదిలోకి వెళ్ళి మాట్లాడుకుందాం'' అన్నాడు రామశేషు.

ముగ్గురూ సదాశివం బెడ్ రూమ్‌లోకి వెళ్ళారు.

పెళ్ళికూతురి తల్లిదండ్రులు వచ్చారన్న వార్త తెలిసి పెరట్లో వంట మనిషికి సూచనలిస్తున్న సదాశివం భార్య అనసూయ హాల్‌లోకి వచ్చింది.

గదిలోకి వెళుతున్న ముగ్గురినీ చూసి ఆశ్చర్యపోయి ఆమె కూడా వారి వెనుక వెళ్ళింది.

అనసూయను చూసిన జానకికి దుఃఖం ఆగలేదు.

''ఎందుకలా ఉన్నారు? ఏమైంది చెప్పండి'' ఆందోళనగా అడిగింది.


''లలిత రాత్రి నిద్రమాత్రలు మింగింది. మేము గమనించి ఆస్పత్రికి తీసుకువెళ్ళడం వల్ల ప్రాణాలు దక్కాయి. మేము చూడకపోతే కనుక లలిత ఈ పాటికి..'' వాక్యం పూర్తి చేయలేకపోయింది జానకి.

''లలిత ఎందుకలా చేసింది?'' నిశ్చేష్టులయ్యారు సదాశివం దంపతులు.

నోటితో జవాబు చెప్పలేక జేబులో నుండి ఉత్తరం తీసి సదాశివం చేతికి అందించాడు రామశేషు.

పూజ్యులైన అమ్మ నాన్నకు లలిత వ్రాయునది. కాలేజీలో నాకంటె రెండు సంవత్సరాలు సీనియర్ అయిన ప్రసాద్, నేను పరస్పరం ఇష్టపడ్డాము. ఈ విషయం గురించి మీతో చెబుదామనుకునేలోపే ఊహించని విధంగా పెళ్ళి కుదిరింది.

మీ అనుమతి లేకుండా ఇంట్లో నుండి వెళ్ళిపోయి



అరుణ

ఇష్టపడిన వ్యక్తిని పెళ్ళి చేసుకోలేను. అలా చేస్తే మీరు నాకిచ్చిన స్వేచ్ఛను దుర్వినియోగం చేసినట్లవుతుంది. రాజీపడి మనసును చంపుకుని మీరు నిర్ణయించిన వ్యక్తిని పెళ్ళి చేసుకోలేను. అందుకే ఈ జీవితాన్ని చాలిస్తున్నాను. నన్ను క్షమిస్తారు కదూ! ప్రేమతో లలిత.

''లలితకు గండం గడిచిందని, నెమ్మదిగా కోలుకుంటుందని డాక్టర్ కొద్దిసేపటి క్రితం చెప్పింది. తన మనసు తెలుసుకున్న తర్వాత ఇక ఈ పెళ్ళి జరపడం భావ్యం కాదనిపించింది. మా అమ్మాయి మరొకరిని ఇష్టపడిందని మాకు ఎంతమాత్రం తెలియదు. ఈ విషయం తెలిస్తే మీ అబ్బాయితో పెళ్ళి ఖాయం చేసే వాళ్ళమే కాదు. మమ్మల్ని క్షమించండి'' సదాశివం చేతులు పట్టుకున్నాడు రామశేషు.

''ఫర్వాలేదు, ఇందులో మీ తప్పేమీ లేదు. బాధపడకండి'' అన్నాడు సదాశివం.

ఓదార్పుగా జానకి భుజం మీద చేయి వేసింది అనసూయ.

''మా వల్ల జరిగిన ఈ పొరపాటుకు మేము ఎంతగానో కుమిలిపోతున్నాము. ఈ పొరపాటును సరిదిద్దుకోవాలని వెంటనే ఇక్కడికి వచ్చాము. మీరు అంగీకరిస్తే మా చిన్నమ్మాయి దాక్షాయణికి, అజయ్‌కు రేపు అదే ముహూర్తంలో పెళ్ళి చేయాలని మా కోరిక''

రామశేషు మాటలకు ఏం జవాబు చెప్పాలో తెలియక అలాగే నిలుచుండిపోయారు సదాశివం, అనసూయ.

తలస్నానం చేసి ఎటాచ్డ్ బాత్‌రూమ్‌లో నుండి బయటికి వచ్చాడు అజయ్.

అమ్మ, నాన్న, కాబోయే అత్తమామలు ఉన్నారు గదిలో.

వారిని చూసి పలకరింపుగా నవ్వాడు. కొద్ది క్షణాలు నిశ్శబ్దం చోటు చేసుకుంది గదిలో. అతనికి సమీపంగా వెళ్ళి విషయం చెప్పి క్షమాపణ కోరాడు రామశేషు.

జరిగిన సంగతి తెలిసిన అజయ్ ఆశ్చర్యపోయాడు. అతని ముఖం ప్రసన్నంగా ఉంది.

''ఈ విషయంలో మీరు ఆమెను ఏమీ అనకండి.. లలిత ఇష్టపడిన వ్యక్తితోనే పెళ్ళి జరిపించండి. మన మధ్య ఎలాంటి అపోహలు, కోపాలు ఉండకూడదు. జరిగినదంతా ఒక పీడకలలా మరిచిపోదాం''

వయసులో చిన్నవాడైనా పెద్దమనసుతో మాట్లాడిన అతని మాటలకు ముచ్చటగా అనిపించింది గదిలో ఉన్న నలుగురికీ.

తన ప్రతిపాదనను అప్పుడు చెప్పాడు సదాశివం, అజయ్‌తో.

''మీరు, మీ అమ్మ, నాన్న ఒప్పుకుంటే రేపు ఉదయం అదే ముహూర్తానికి మా చిన్నమ్మాయి దాక్షాయణికీ, మీకు పెళ్ళి జరిపిస్తాము''

తల్లిదండ్రుల వైపు చూశాడు అజయ్. వారు కూడా అతని వైపు చూశారు. వారి చూపుల్లో అతనికి జవాబు దొరికింది.

## ప్రవర్తనే కారణమా?

**ఏ నిముషానికి ఏం జరుగుతుందో ఎవ్వరూ ఊహించలేం. బాలీవుడ్‌లో కొన్ని సంఘటనలు యథాలాపంగా జరిగిపోతుంటాయి. 'కౌన్ హై జో సప్నో మై ఆయా' చిత్రంలో నటించే ఛాన్స్ కొట్టేసిన ఆర్తీఛాబ్రియాని కాదని ఆ చిత్ర దర్శకుడు రిచాని ఆ పాత్రకి ఎంపికచేసుకుని ఆర్తీకి షాక్ ఇచ్చాడు. 'ఆమె ప్రవర్తనే ఈ పరిణామానికి కారణం' అంటూ పరిశ్రమ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. 'ఈ చిత్రం అంటే నాకెంతో ఇష్టం. అలాగే తెలుగులో నేను నటిస్తున్న ఓ చిత్రం ఇంచుమించు పూర్తయిపోయింది. విదేశాల్లో షూటింగ్ కోసం వెళ్లాల్సి ఉంది. నేనిచ్చిన కాల్షీట్లు కాదని నిర్మాత, దర్శకులు నాపై వత్తిడి తెచ్చారు. అందుకే నేను అలా ప్రవర్తించాల్సి వచ్చింది' అంటూ వివరణ ఇచ్చింది ఆర్తీ.**



అజయ్ ఏం చెబుతాడో ఎదురుచూస్తున్నారు నలుగురూ.

ఒక్క నిముషం ఆలోచించాడు.

''నేను ఆమెతో మాట్లాడాలి''

జేబులో నుంచి సెల్‌ఫోన్ తీసి నంబర్ డయల్ చేసి అతనికందించాడు రామశేషు.

''మీ అమ్మాయి పేరేమిటి?''

కొద్దిసేపటి క్రితం విన్న ఆమె పేరు గుర్తు తెచ్చుకోడానికి ప్రయత్నించాడు.

''దాక్షాయణి'' చెప్పింది జానకి.

''హలో'' అవతలివైపు నుండి వినిపించింది.

''దాక్షాయణిగారు ఉన్నారా?''

''నేనే మాట్లాడుతున్నాను. చెప్పండి''

''అయామ్ అజయ్. ఇంట్లో జరిగిన విషయాలు మీ అమ్మ, నాన్న చెప్పారు. రేపు ఉదయం అదే ముహూర్తానికి మన పెళ్ళి జరిపిస్తామంటున్నారు. మీకు ఇష్టమేనా?'' మృదువుగా అడిగాడు.

అతను నేరుగా తనను ఈ విషయం అడుగుతాడని ఆమె ఊహించలేదు.

''ఇ.. ఇష్టమే'' తడబాటుగా చెప్పింది.

''థాంక్యూ! ఈ పెళ్ళికి నేను కూడా ఇష్టపడుతున్నాను. ఉంటాను'' ఆమెతో చెప్పాడు.

రామశేషు సంతోషంగా సదాశివం చేతులు పట్టుకుని ఊపేశాడు.

అజయ్‌కు, సదాశివం దంపతులకు పదే పదే కృతజ్ఞతలు చెప్పి సెలవు తీసుకున్నారు రామశేషు, జానకి.

ఒకే ఒక్క నిమిషంలో కొడుకు తీసుకున్న నిర్ణయానికి అబ్బురపడ్డారు సదాశివం, అనసూయ.

''మంచి నిర్ణయం తీసుకున్నావు నాన్నా!'' రెండడుగులు ముందుకు వేసి కొడుకు మీద చేయి వేస్తూ అంది అనసూయ.

''వాళ్ళు అవమానంతోను, బాధతోను కుమిలిపోతున్నారమ్మా! వారిని ఓదార్చడానికి నేను చేయగలిగింది చేస్తున్నాను. అంతే'' అన్నాడు.

దాక్షాయణిని తాను చూశాడా? గుర్తుకు తెచ్చుకోడానికి ప్రయత్నిస్తున్నాడతను.

కొడుకు ఏం ఆలోచిస్తున్నాడో అనసూయ గ్రహించింది.

''నువ్వు ఆ అమ్మాయిని చూడలేదు. చూడని వ్యక్తిని గుర్తు తెచ్చుకోడానికి ప్రయత్నిస్తున్నావెందుకు కన్నా! దాక్షాయణిని నేను చూశానులే'' అజయ్‌తో చెప్పి వంట గదిలోకి వెళ్ళిందామె.

మర్నాడు వివాహసమయంలో బంధుమిత్రులు కొందరు చెవులు కొరుక్కుంటున్నా రామ

శేషుకు, జానకికి ధైర్యం చెప్పారు సదాశివం దంపతులు.

''ఎప్పుడు ఎవరికి ఎవరు ఎలా ముడిపడాలో భగవంతుడు ముందుగా నిర్ణయిస్తాడు. మన చేతుల్లో ఏమీ లేదు. మీరు ధైర్యంగా, సంతోషంగా ఉండండి''

మగపెళ్ళివారం అనే భేషజం లేకుండా ఆప్యాయంగా ఊరడిస్తున్న ఆ దంపతుల మంచితనానికి చేతులెత్తి నమస్కరించారు రామశేషు, జానకి.

ఆరోజు రాత్రి అత్తగారింట్లో భోజనం చేశాక అన్నాడు ''లలితతో మాట్లాడాలి''

ఆమె గదిలోకి తీసుకెళ్ళాడు రామశేషు.

''మీరు కోరుకున్న వ్యక్తితో త్వరలోనే మీ పెళ్ళి జరగాలని కోరుకుంటున్నాను. గుడ్‌లక్'' అజయ్ చెప్పాడు ఆమెతో.

## మరచిపోలేనిది

**సినిమా షూటింగ్స్ కోసం అవుడ్‌డోర్స్‌కి వెళ్లే తారలకి కొన్ని అనుభవాలు కలకాలం గుర్తుండిపోతాయి. సీనియర్ నటుల జీవనశైలి వారికి ఎంతో స్ఫూర్తినిచ్చి జీవితంలో ఉన్నతశిఖరాలకు బాటను వేస్తుంది. అచ్చం ఇలాంటి మధురానుభూతికి లోనయ్యింది రాణీముఖర్జీ. తాజాగా ఆమె నటించిన 'ఛల్తే ఛల్తే' సినిమాకి మంచి టాక్ రావడంతో ఆమె కొన్ని అనుభూతుల్ని అందరితో పంచుకుంటోంది. 'సినిమా నిర్మాణంపై హీరో, హీరోయిన్లకు అవగాహన ఉంటే మంచిది' అని చెప్పే రాణీకి నటనతో పాటు డైరెక్షన్ కూడా చేయాలనుందా అంటే ఏమో చెప్పలేం అంటోంది.**

బలహీనంగా నవ్వి తల దించుకుంది లలిత. అంతకంటే ఎక్కువ మాట్లాడి ఆమెను కష్టపెట్టడం ఇష్టంలేక గదిలోనుంచి బయటికి వచ్చాడు.

అల్లుడి సంస్కారం, మాట తీరు చూసిన రామశేషుకు చాలా సంతోషంగా అనిపించింది.

నవ వధూవరుల ఏకాంతానికి భంగం కలగకూడదని డాబామీద గది ఏర్పాటు చేశారు.

దాక్షాయణికి దుఃఖంగా, గాభరాగా, అలసటగా ఉంది. అక్క అనాలోచితంగా ఆత్మహత్యా ప్రయత్నం చేసినందుకు, ఆమె పెళ్ళి తప్పిపోయినందుకు దాక్షాయణికి బాధగా ఉంది. మొన్న రాత్రి అక్క హాస్పిటల్లో ప్రాణాలతో పోరాడుతూ ఉంటే కోటి దేవుళ్ళను ప్రార్థిస్తూ గడిపింది తాను. అక్కకు ప్రాణగండం తప్పిందని సంతోషిస్తుంటే అజయ్‌తో పెళ్ళికి ఒప్పుకుంటావా? అని అమ్మానాన్న కన్నీటితో అడిగారు. ఊహించని ప్రశ్నకు బిత్తరపోయి తల్లిదండ్రుల పరువు కాపాడాలన్న ఆలోచనతో, కేవలం వారిని సంతోషపెట్టాలన్న కోరికతో తలూపింది. అకస్మాత్తుగా నిర్ణయించబడిన తన పెళ్ళి పట్ల నిన్న అంతా ఆదుర్దాగా గడిపింది. ఈరోజు ఉదయం పెళ్ళి జరిగింది. రెండు రోజుల నుండి ఆమె మానసికంగా, శారీరకంగా అలసిపోయింది.

విశ్రాంతి లేకపోవడం వల్ల, నిద్రలేమి వల్ల ఆమెకు ఒళ్ళు నొప్పులుగా ఉంది. ఉదయం పెళ్ళి చేసిన బ్రహ్మగారు శాస్త్రోక్తంగా పద్ధతి ప్రకారం వివాహతంతు జరిపించడం వల్ల దాదాపు నాలుగు గంటలపాటు పెళ్ళి పీటల మీద కూర్చోవలసి వచ్చింది. అందువల్లనో ఏమో కాళ్ళు నొప్పులుగా ఉన్నాయి.

నెమ్మదిగా నడిచి వచ్చి ఏలకుల సువాసనతో ఉన్న పాలగ్లాసు అతని చేతికందించింది. అలసటగా అనిపించి మంచం మీద కొంచెం దూరంగా కూర్చుంది.

''నీ పేరు చాలా బావుంది'' అన్నాడు.

నవ్వింది పలుచని పెదవుల మధ్య నుండి తెల్లని పలువరుస కనిపించేలా.

''మా అమ్మ దేవీ భక్తురాలు. ప్రతిరోజూ శ్రీచక్రార్చన చేస్తుంది. అమ్మవారి సహస్రనామాలలో దాక్షాయణి అనే నామం ఒకటి. దక్షప్రజాపతి కుమార్తె దాక్షాయణి'' అతనికి అర్థమయ్యేటట్లు చెప్పింది.

అలాగా! అన్నట్లు చూశాడు.



మరునిముషంలో ఆమెకు తెలియకుండానే కళ్ళు మూతలుపడ్డాయి. నెమ్మదిగా మంచం మీద వాలిపోయింది.

''దాక్షాయణీ!'' చేతిమీద నెమ్మదిగా తట్టి ఆప్యాయంగా పిలిచాడు.

కళ్ళు తెరిచి అతని వైపు చూసింది. వెనువెంటనే ఆమె కళ్ళు మళ్ళీ మూతపడ్డాయి.

ఆదమరచి నిద్రపోతోందామె.

చక్కని కనుముక్కు తీరుతో, పసిమి రంగులో మెరిసిపోతూ ముచ్చటగా ఉన్న భార్యను అలాగే చూస్తూ కూర్చుండిపోయాడు చాలాసేపు.

''ఈ పెళ్ళి జరిగితే మీరు వెంటనే తిరుపతి వెళ్ళి స్వామివారి దర్శనం చేసుకుంటారని మొక్కుకున్నాము. తిరుపతి వెళ్ళి రండి బాబూ'' మర్నాడు ఉదయం మామగారు చెప్పారు.

''నా అమెరికా ప్రయాణానికి ఇంకా 5 రోజులే గడువుంది. ఈ వారంతో నా సెలవు పూర్తవుతుంది కాబట్టి ప్రయాణం వాయిదా వేయడానికి వీలు కాదు. తిరుపతి వెళ్ళి దర్శనం చేసుకుని అటునుండి చెన్నయ్ వెళతాము'' చెప్పాడు అజయ్.

''మనం కూడా వాళ్ళతోపాటు తిరుపతి వెళదామా?'' సదాశివం భార్యను అడిగాడు.

''కొత్తదంపతుల వెంట మనం వెళ్ళడం బావుండదు. ఈ నాలుగు రోజులు వాళ్ళను ఒంటరిగా వదిలేస్తే సరదాగా గడుపుతారు. మనం తిరుపతి తర్వాత వెళ్ళివద్దాం'' తండ్రికి నచ్చజెబుతున్న తల్లి మాటలకు నవ్వాడు అజయ్.

తిరుమల ఎక్స్‌ప్రెస్ సెకండ్ ఏసిలో ఎక్కికూర్చున్నారు దాక్షాయణి, అజయ్.

అనసూయ కోడలి పక్కన కూర్చుని నెమ్మదిగా చెబుతోంది ''అనుకోకుండా జరిగిన ఈ పెళ్ళివల్ల మీరిద్దరూ మానసికంగా కొంత ఒత్తిడికి గురై ఉండవచ్చు.

మా అబ్బాయి కాబట్టే నేను అజయ్‌ను మెచ్చుకోకూడదు కానీ వాడిది చాలా గొప్ప వ్యక్తిత్వం. ఇది మీకు హనీమూన్ ట్రిప్ లాంటిది. ఎలాంటి ఆలోచనలు పెట్టుకోకుండా ఆనందంగా గడపండి'' అత్తగారి మాటలు మౌనంగా వింది దాక్షయణి.

అజయ్ చెన్నయ్‌లో ఫ్లైట్ ఎక్కిన తరువాత దాక్షాయణి ఒంటరిగా తిరిగి వచ్చేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చెప్పి రైలు దిగి చెయ్యి ఊపింది అనసూయ.

తిరుమలలో స్వామి దర్శనం చేసుకుని రూమ్‌కు వచ్చాక భార్యను దగ్గరగా తీసుకున్నాడు.

దాక్షాయణి ముఖంలో ఏదో తెలియని ఆవేదన కొట్టొచ్చినట్లు కనిపించిందతనికి.

ఆమె పలుచని పొట్టమీద చేయి వేయబోయి ఆగిపోయాడు.

కన్నీటిని ఆపుకోడానికి పక్కకు తిరిగింది.

''మీ అక్క భవిష్యత్తు గురించి ఆలోచించి బాధ

పడుతున్నావా?''

అవునన్నట్టు తలూపింది.

''ఆమె కోరుకున్న వ్యక్తితో త్వరలో పెళ్ళి జరగాలని మనం కోరుకుందాం. పెళ్ళిళ్ళు స్వర్గంలో జరుగుతాయని పెద్దలు ఎందుకంటారో ఇపుడు బాగా అర్థమైంది కదూ! రెండు రోజుల క్రితం వరకు నేను నిన్ను చూడలేదు. మన పెళ్ళి జరుగుతుందని ఊహించలేదు. కానీ జరిగింది. మనిద్దరం హాయిగా ఎంజాయ్ చేస్తామన్న ఆశతో పెద్దవాళ్ళు రాకుండా మనల్ని మాత్రమే ఇక్కడికి పంపారు. జీవితంలో అపురూపమైన క్షణాలివి. మధురమైన ఈ క్షణాలను ఆనందంగా గడుపుదాం'' అనునయంగా చెప్పాడు.

అతని వైపు చూసి తలదించుకుంది.

''నాకు...నాకు కొంచెం టైమ్ కావాలి. మా అమ్మ, నాన్న మాట కాదనలేక నన్ను పెళ్ళి చేసుకున్నందుకు థాంక్స్. పైకి చూడడానికి నేను మీకు మామూలుగా ఉన్నట్లు కనిపించినా నా మనసు అలజడిగా ఉంది. నేను ఈ షాక్ నుండి ఇంకా తేరుకోలేదు. అందుకే కొంచెం వ్యవధి కోరుకుంటున్నాను''

ఆమె మాటలకు మారు చెప్పలేకపోయాడు.

దాక్షాయణి మూడీగా ఉండడం వల్ల ఇద్దరిమధ్యా చనువు ఏర్పడలేదు.

తిరుమలలో సైట్ సీయింగ్‌కు వెళ్ళినప్పుడు, కాళహస్తి సందర్శించినప్పుడు, కాణిపాకం ప్రయాణంలో కూడా ఆమె అలాగే ఉంది.

తిరుపతి నుండి చెన్నయ్ చేరుకుని హోటల్‌లో దిగారు.

స్నానం చేసి ఫ్రెష్ అయ్యాడతను. ఆమె కూడా స్నానం చేసి వచ్చాక ''మైలాపూర్ కపాలీశ్వర టెంపుల్‌కు వెళదామా?'' అడిగాడు.

''అలాగే'' అంది.

త్వరత్వరగా జడవేసుకుని నుదుట తిలకం దిద్దుకుంది.

సహజమైన అందంతో ఉన్న ఆమె మీది నుండి బలవంతంగా చూపులు తిప్పుకున్నాడు.

''అమ్మకు ఫోన్ చేసి మాట్లాడతాను. మొన్న తిరుపతి చేరిన వెంటనే ఫోన్ చేశాను. ఆ తర్వాత చేయలేదు. అక్క ఎలా ఉందో కనుక్కుంటాను'' అంది.

''సరే'' బాల్కనీలోకి వెళ్ళి నిలబడ్డాడు.

అయిదు నిమిషాల తర్వాత టెలిఫోన్ పెట్టేసి సంతోషంగా అతని దగ్గరకు వచ్చింది.

''గుడ్ న్యూస్ చెప్పనా? ఎల్లుండి రాత్రి అక్క పెళ్ళి. ఢిల్లీలో కొత్తగా ఉద్యోగంలో చేరిన ప్రసాద్‌కు, అక్క చేసిన పని తెలిసి తన తల్లిదండ్రులను తీసుకుని వచ్చాడట. ఆర్భాటం లేకుండా సింపుల్‌గా పెళ్ళి చేయమని కోరాడట. అక్క ఎంత హేపీగా ఉందో ఫోన్‌లో తన మాటల్ని బట్టే అర్థమవుతోంది'' ఆనందంగా చెప్పింది.

తొలిసారిగా భార్య ముఖంలో ఆనందాన్ని, వెలుగును చూస్తున్నాడతను.

అక్క పెళ్ళి ఆమె ఇష్టపడిన వ్యక్తితో జరగబోతోందన్న ఆనందం ఆమె ముఖంలో ప్రతిఫలించి ముఖ సౌందర్యాన్ని రెట్టింపు చేసింది.

దైవదర్శనం చేసుకుని సాయంత్రం 6 గంటలకు రూమ్‌కు చేరుకున్నారు.

తెల్లవారు ఝామున మూడు గంటలకు ఫ్లైట్ బయల్దేరుతుంది.

ఆమెను ఏదో అడగాలని ఉందతనికి. రెండు మూడుసార్లు నోరు తెరిచి అడగబోయి దాక్షాయణి ఎలా రియాక్టవుతుందో అని భావించి మిన్నకుండిపోయాడు.

అతను అడగదలుచుకున్నదేమిటో గ్రహించింది. చకచకా తమ వస్తువులు అన్నీ సర్దేసి సిద్ధంగా ఉంచింది. తన సూట్‌కేస్ ఒక పక్కగా పెట్టింది.

అతనికి దగ్గరగా వచ్చి నిలబడింది.

''పెళ్ళయిన ఈ 5 రోజుల నుండి మనసు అలజడిగా ఉండి మీకు దగ్గర కాలేకపోయాను. ఇపుడు నా మనసు కుదుటపడింది. చాలా హాయిగా, ఆనందంగా ఉంది'' అతని భుజానికి తన శిరస్సు ఆనించింది.

సంతోషంగా చూశాడు. ఆమె ముఖాన్ని కొద్దిగా పక్కకు వంచి చెక్కిలిమీద ముద్దుపెట్టుకున్నాడు.

''మీసాలు గుచ్చుకుంటున్నాయి'' బుగ్గమీద చేతితో రాసుకుంటూ మురిపెంగా అంది.

నవ్వి ఆమె చెక్కిలి మీద వేళ్ళతో సున్నితంగా నిమిరాడు.

''ఇది మొదటి ముద్దు కాబట్టి మీసాలు గుచ్చుకోకుండా ఎలా ముద్దుపెట్టుకోవాలో తెలియలేదు. ప్రాక్టీస్ మీద నేర్చుకుంటాను'' భార్యను మంచం మీద పడుకోబెట్టి మీదికి వంగాడు.

అతని పెదవులు ఆమె చెంపలను చుంబించి నుదుటి మీదికి వెళ్ళాయి. కొద్ది సేపయ్యాక అక్కడి నుండి పాపిటలోకి చేరుకుని కిందికి వచ్చి ఆమె పెదవులను పలకరించి, చెంపలకు హలో చెప్పి ఇంకొంచెం కిందికి ప్రయాణించాయి.

దాక్షాయణి పరవశంగా కదిలింది.

ఎంతసేపు గడిచిందో వారికే తెలియలేదు.

సంతోషంగా ఉంది వారికి ఒకరిలో ఒకరు కలిసిపోయినందుకు. బాధగా ఉంది. కొద్దిరోజులు ఎడబాటు కలుగుతున్నందుకు. టైమ్ చూశాడు అజయ్. రాత్రి పదకొండయింది. ''నిన్ను వదిలి వెళ్ళాలనిపించడం లేదు'' ఆమెను మరింత దగ్గరకు లాక్కుని మెడవంపులో ముద్దు పెట్టుకుని లేచి నిలబడ్డాడు.

కొద్ది వారాల తర్వాత-

డెట్రాయిట్ ఎయిర్‌పోర్ట్‌లో విమానం దిగిన దాక్షాయణి సంతోషంగా చేయి ఊపింది అతన్ని చూసి.

కారు డ్రైవ్ చేస్తున్న అజయ్‌కు సన్నిహితంగా కూర్చుంది. ఒకరి స్పర్శ మరొకరికి ఎంతో హాయిని కలిగిస్తోంది.

గత ఆరు వారాలుగా ఇంటర్‌నెట్‌లో ఒకరినొకరు చూసుకుంటూ గంటలు గంటలు మాట్లాడుకున్న ఆ దంపతులు ఇప్పుడు మాటలు రాని వారిలా మౌనంగా ఉండిపోయారు సంతోషంతో.

ఇంటికి వచ్చాక స్నానం చేసి లైట్‌గా టిఫిన్ తీసుకుంది.

''ప్రయాణంలో అలసిపోయి ఉంటావు. రెస్ట్ తీసుకో'' గోరింటాకుతో ఎర్రగా పండిన ఆమె అరచేతుల్లో ఇష్టంగా ముద్దుపెట్టుకుంటూ అన్నాడు.

''ఊహు! అలసట అనిపించడంలేదు. మీరు కూడా రండి. ఇద్దరం కలిసి రెస్ట్ తీసుకుందాం'' అంది అల్లరిగా.

నవ్వి ఆమెకు చేరువగా మంచం మీద పడుకున్నాడు.

ఒత్తుగా, పొడవుగా ఉన్న ఆమె జడను చేతుల్లోకి తీసుకుని కాసేపు ఆడుకున్నాడు.

''మీసాలు గుచ్చుకోకుండా ఎలా ముద్దుపెట్టుకోవాలో ఇకనుండి రోజూ ప్రాక్టీస్ చేసి నేర్చుకుంటాను'' ఆమె చెవిలో గుసగుసగా చెప్పాడు.

''గుచ్చుకున్నా పర్వాలేదు'' హాయిగా నవ్వింది.

మాతృభూమిపై తొలి సమాగమం జరిగిన ఆరువారాల తర్వాత అమెరికాలో జరిగిన ద్వితీయ సమాగమం మరింత మధురంగా అనిపించింది ఆ దంపతులకు.

చాలాసేపటి తర్వాత అలసిపోయి నిద్రిస్తున్న భర్తను సంతోషంగా చూస్తూ అతనికి మరింత దగ్గరగా జరిగింది దాక్షాయణి.

☆

